15న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

ప్రజాశక్తి-అమలాపురం

ఈ నెల 15వ తేదీన ఉప్పలగుప్తం మండలంలో మండల స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, డివిజనల్ స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజానీకం తమ సమస్యలను మండల కేంద్రంలో ఏర్పాటు చేసే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీలు రాతపూర్వకంగా అందించి తగు పరిష్కార మార్గాలు కోరాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రధాన కేంద్రం అమలాపురంలో, జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి అధికారులతో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని ఆయన ప్రకటనలో తెలిపారు.

ప్రమాదంలో ప్రజల ప్రాణాలు

- శిథిల స్థితిలో స్లూయిజ్‌లు
- కార్యాచరణకు నోచని ప్రతిపాదనలు

ప్రజాశక్తి-మామిడికుదురు

పంట సాగుకు కాలువలు ఎంత ప్రాధాన్యత ఉన్నాయో భారీ వర్షాలు, వరదల సమయంలో మురుగునీరు మళ్లించేందుకు అవుట్ ఫాల్ స్లూయిజ్‌లు కీలక పాత్ర పోషిస్తాయి. అయిదేళ్ల నుంచి పాలకులు, అధికారులు వ్యవహరిస్తున్న తీరు ఇవి పూర్తిగా కుప్పకూలే వరకూ వేచి చూసే ధోరణిలా కనిపిస్తుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మీడియం డ్రెయిన్ నుంచి మురుగు ముంపు నీటిని నదిలోకి మళ్లించేందుకు సముద్రం పోటు నీరు డ్రెయిన్‌లోకి రాకుండా నిరోధించేందుకు ఏటిగట్టుకు బ్రిటిష్ వారి హయాంలో నిర్మించిన అవుట్ ఫాల్ స్లూయిజ్‌లు విరిగి పడిపోతున్నాయి. డెల్టా ఆధునీకరణలో వీటికి నిధులు కేటాయించినా మోక్షం కలగలేదు. ఇప్పటికే రక్షణ కరువైన ఆ కట్టడాలపై రాకపోకలు నిలిపివేశారు. స్థానికులు రైతులు తీవ్ర యాతన పడుతున్నారు సమస్యకు పరిష్కారం లేక పోవడంతో అచేతనంగా చూస్తున్నారు.

ఆధునికరణకు నోచుకోని స్లూయిజ్

వైనతేయ నది తీరంలోని ఆదుర్రులో వాడబోడి మీడియం డ్రెయిన్‌కు ఉన్న శిథిల అవుట్ ఫాల్ స్లూయిస్ దెబ్బతిన్న తలుపులు మార్చడం మినహా 2007లో కరకట్ట విస్తరణలో ఆధునీకరణకు నోచుకోలేదు. కింది భాగంలో పెచ్చులూడి ఊచలు తేలిన స్లూయిజ్‌పై 2003 నవంబర్ 10 ట్రాక్టర్ వెళుతుండగా స్లాబ్ ఒక వైపు కంగి పోవడంతో ప్రాణాపాయం తప్పింది. మిగతా స్లాబు కట్టడం నెర్రలు తీసి పెచ్చులు ఊడిపోతూ ఆందోళన కలిగిస్తోంది. జులై ఆగస్టు వరదల సీజన్ కావడంతో ఏ ముప్పు పొంచి ఉందోనని రైతులు, స్థానికులు ఆందోళన చెందుతున్నారు. దీంతో స్లూయిజ్‌పై వాహనాల రాకపోకలను నిలిపివేసి ఎవరూ వెళ్లకూడదంటూ అధికారులు హెచ్చరిక బోర్డు పెట్టారు. 450 ఎకరాల వరి ఆయకట్టు సుమారు 1200 ఎకరాల కొబ్బరి తోటల నుంచి మురుగు ముంపు నీరు దిగడంతో పాటు తీర గ్రామాల్లో రాకపోకలకు ఆధారమైన వాడబోడి స్లూయిజ్ ప్రస్తుతం ఏ క్షణంలోనైనా కుప్పకూలే పరిస్థితికి చేరింది.

ఆదుర్రులో కూలిన స్లూయిజ్ వద్ద కూరుకుపోయిన ట్రాక్టర్ (ఫైల్ ఫోటో)

కడలి డ్రెయిన్స్, బచ్చలబంధ స్లూయిజ్‌ల దుస్థితి

ఆదుర్రులో వాడబోడి మీడియం డ్రెయిన్ స్లూయిజ్‌కు సమీపంలో 210 హెక్టార్ల పంట పొలాలకు ఆధారమైన బచ్చలబంధ స్లూయిజ్ శిథిల స్థితికి చేరడంతో వాటి పునర్నిర్మాణానికి రూ.2.45 కోట్లతో ప్రతిపాదనలు పంపించారు. గోగన్నమఠంలోని కడలి మీడియం డ్రెయిన్‌పై ఉన్న శిథిల అవుట్‌ఫాల్ స్లూయిజ్ ఆధునికరణకు రూ.4.28 కోట్లు వ్యయం అవసరం అయ్యే ప్రతిపాదనలు పంపించారు. వాడ స్లూయిజ్ ఆధునీకరణకు రూ.4.16 కోట్ల ప్రతిపాదనలు పంపారు. సత్వరమే నిధులు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టాలని విన్నపాలు చేస్తున్నారు.

శిథిల స్లూయిజ్‌ను ఆధునికీకరించాలని సర్పచులు, రైతుల నిరసన (ఫైల్ ఫోటో)

పొంచి ఉన్న ముప్పు

శిథిల స్థితిలో ఉన్న అవుట్ పాల్ స్లూయిజ్ ఆధునికీకరణకు నోచుకోక ఏళ్ల తరబడి ప్రతిపాదనలకే పరిమితం అవడంతో వర్షాలు వరదలు సమయంలో మురుగు నీరు పోటెత్తి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గత ప్రభుత్వంలో పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని ప్రస్తుతం వరదల నేపథ్యంలో మురుగునీరు పోటెత్తి లూటుకుర్రు, ఆదుర్రు, పాశర్లపూడిలంక, పాశర్లపూడి గ్రామాల్లో నివాస గృహాలు, ఆక్వా, వరి రైతులు ఆందోళన చెందుతున్నారు.

- అడబాల రామ సత్యనారాయణ, సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు.

ఆరోగ్య పరిరక్షణపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

మహిళలంతా పరిసరాల పరిశుభ్రతతో పాటు రుతుక్రమ ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలని ఒఎన్‌జిసి రాజమండి కేజీ బేసిన్ మేనేజర్ కె.కరవణన్ అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాల జిల్లా కార్యాలయాల ప్రాంగణంలోని ఆడిటోరియం హాల్లో పీపుల్స్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యాన ఆదివారం సంస్థ గౌరవాధ్యక్షుడు టి.నాగ రాజారావు అధ్యక్షతన స్వచ్ఛత పక్వాడపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా మనీషా శర్మ మాట్లాడుతూ గాంధీజీ చూపిన స్వచ్ఛతను పాటించడమే కాక ప్రతి మహిళా పరిసరాల పరిశుభ్రతతో పాటు రుతుక్రమ సమయంలో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు, పాటించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. ఒఎన్‌జిసి జనరల్ మేనేజర్ కరవణన్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్య సంరక్షణలో ముఖ్యంగా రుతు సమయంలో తగు జాగ్రత్తలు పాటించడమే కాక మలమూత్ర విసర్జన అనంతరం చేతులు సబ్బుతో కడుక్కోవాలని, మంచి ఆహారం తీసుకోవడంలో జాగ్రతలు పాటించడం ద్వారా ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. అనంతరం అమలాపురం, ముమ్మిడివరం బిసి బాలికల వసతి గహంలో చదువుకుంటున్న విద్యార్థినిలు సుమారు 135 మందికి జ్యూట్ బ్యాగ్, ఎస్ఎస్ వాటర్ బాటిల్స్, హైజీన్ కిట్‌లను కరవణన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ మురుగేషన్, ఒఎన్‌జిసి సిఎస్ఆర్ కో ఆర్డినేటర్ కె.ముత్తయ్య, సబితా సాహూ, శ్రీనివాస్ భారతి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కన్నిడి వెంకటేశ్వర రావు, సభ్యులు సిహెచ్.శ్రీనివాస్, కార్తిక్ శివ కుమార్, లక్ష్మణ్ వెంకటేష్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు కిట్లు పంపిణీ చేస్తున్న ఒఎన్‌జిసి అధికారులు

కోనసీమ బాలోత్సవం బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కొత్తపేట

జితేంద్ర సేవా ఫౌండేషన్, మనం ట్రస్ట్ అధ్వర్యంలో నిర్వహించనున్న కోనసీమ బాలోత్సవం విజయవంతం కావాలని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ఆకాంక్షించారు. కొత్తపేటలో ఆగస్టు 10, 11 తేదీల్లో జరగనున్న కోనసీమ బాలోత్సవం బ్రోచర్‌ను ఆదివారం స్థానిక కాపు కళ్యాణ మండపంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ సత్యానందరావు మాట్లాడుతూ పిల్లల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు బాలోత్సవం వంటి కార్యక్రమాలు దోహద పడతాయన్నారు. జితేంద్ర సేవా ఫౌండేషన్, మనం ట్రస్ట్ అధ్వర్యంలో ఈ పిల్లల పండుగ జరగనుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు, ధరణాల రామకష్ణ, చింతం విజయ కృష్ణ మోహన్, కముజు వెంకటేశ్వరరావు, జితేంద్ర సేవా ఫౌండేషన్ చైర్మన్ ఎం.జితేంద్ర కుమార్, మనం ట్రస్ట్ చైర్మన్ కె.వీరబాబు, కోనసీమ బాలోత్సవ అధ్యక్షుడు కర్రి కాశీ విశ్వనాథం, కొత్తపేట మనం ట్రస్ట్ అధ్యక్షుడు వై.పవన్ కుమార్, ఆర్‌కె స్టడీ సెంటర్ అధినేత పి.రామకృష్ణ, జెఎస్ఎఫ్ వైస్ చైర్మన్ రాయుడు దుర్గా రామ్ ప్రసాద్, బొక్కా కిరణ్ బాబు, డి.ఆనంద్ పట్నాయక్, బాలాజీ, కుసుమ, పద్మ, ఎం.నాగమల్లేష్ పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ బండారు సత్యానందరావు

దళిత మహిళ హంతకులను శిక్షించాలి

ప్రజాశక్తి-అమలాపురం

కర్నూలు జిల్లా ఆదోనిలో భూ వివాదం నేపథ్యంలో దళిత మహిళపై ట్రాక్టర్ ఎక్కించి హత్య చేసిన కఠినంగా శిక్షించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. నాగనాతనహళ్లి గ్రామానికి చెందిన దళిత మహిళ గుండమ్మను పొలం సరిహద్దు విషయమై అదే గ్రామానికి చెందిన రాఘవేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి కోర్టులో దావా వేశారని తెలిపారు. భూ వివాదం కోర్టులో పొలం దున్నేందుకు రాఘవేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మరో నలుగురు ట్రాక్టర్‌తో పొలానికి వెళ్లారన్నారు. వీరిని గుండమ్మ అడ్డు కోనే ప్రయత్నం చేయగా పొలం దున్నడానికి తీసుకు వచ్చిన ట్రాక్టర్‌ను గుండమ్మ పైకి ఎక్కించి చంపేశారని తెలిపారు. ఆమెకు తోడుగా వెళ్లిన మరో వ్యక్తిపైనా వారు దాడి చేసి గాయపరిచారని తెలిపారు. నిందితులను కఠినంగా శిక్షించాలని వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు.

దళితునిపై వేడి నూనె పోసిన వ్యక్తిని శిక్షించాలి

దళితుడు కళ్లు తిరిగి ఇంటి అరుగుపై కూర్చున్నాడని సలసల కాగే నూనె ఒంటిపై పోసి హత్య చేసేందుకు ప్రయత్నించిన దోషులను తక్షణమే అరెస్టు చేయాలని కారెం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. కడప జిల్లా ఒంటిమిట్టలో కదిరి ప్రభాకర్ అనే దళితుడు అంతక్రియలకు వెళ్లి తిరిగి వస్తుండగా, కళ్లు తిరిగినట్లు అనిపించడంతో రోడ్డుకు ఆనుకొని ఉన్న ఇంటి అరుగుపై కూర్చున్నందుకు చిన్నప్ప గజ్జల వెంకటసుబ్బారెడ్డి దుర్భాషలాడి కర్రతో విచక్షణారహితంగా దాడి చేశాడన్నారు. కళాయిలో కాగుతున్న నూనెను బాధితుడు మీద పోసి చంపేందుకు ప్రయత్నించాడన్నారు. నిందితుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

బాలుని వైద్యానికి రూ.50 వేల సాయం

ప్రజాశక్తి-కొత్తపేట

రావులపాలెం మండల వెదిరేశ్వరం మూలగూడెం గ్రామానికి చెందిన ఇళ్ల వెంకటేశ్వరావు, నాగలక్ష్మి దంపతుల కుమారుని వైద్య నిమిత్తం కొత్తపేట మండల యువ శెట్టిబలిజ సంఘ సభ్యులు రూ.50 వేలు ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. బాలుడు లివర్ వ్యాధి వల్ల తీవ్ర అనారోగ్యానికి గురై హైదరాబాద్ పీస్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. కొద్దిరోజులు నుంచి వైద్యం అందిస్తున్నా బాలుడు పరిస్థితి విషమంగానే ఉండటంతో వైద్యులు సూచన మేరకు బాలునికి లివర్ మార్చాలని వైద్యులు తెలిపారు. లివర్ మార్పిడికి కనీసం రూ.25 లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపారు. ఇప్పటికే ఉన్నదంతా బాలుడు వైద్యం కోసం ఖర్చు చేసిన కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారనే విషయాన్ని తెలుసుకున్న సభ్యులు తమ వంతు సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బొక్కా ప్రసాద్, గౌరవాధ్యక్షుడు యనమదల శ్రీనివాస్, సెక్రటరీ శీలం కొండబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ముషిణి వెంకట రమణ, జాయింట్ సెక్రటరీ కడలి భీమా, ట్రెజరరీ మామిడిశెట్టి బాలాజీ, బొక్కా పళ్లంశెట్టి, చిట్టూరి శ్రీను, వాసంశెట్టి శ్రీనివాస్, కముజు శ్రీను, కేతా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న ఉపాధ్యాయులు

బాధితురాలికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

అరుదైన వ్యాధితో బాధ పడుతున్న బాధితురాలికి ముమ్మిడివరం డాక్టర్ ఎంజిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఆదివారం ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని కొత్తలంక పంచాయతీ పరిధిలోని తొట్లపాలెం గ్రామానికి చెందిన అకుమర్తి నాగేంద్రప్రసాద్, శాంతి కుమారి కుమార్తె జ్యోతి అరుదైన వ్యాధితో బాధ పడుతూ మంచానికే పరిమితమైంది. చదువులో చురుగ్గా ఉంటూ, పాటశాలలో జరిగే సాంస్కతిక కార్యక్రమాల్లో ముందుండే జ్యోతి ఇటీవల వ్యాధి బారిన పడి మంచానికే పరిమితమయ్యింది. తండ్రి ఆటో నడపడం ద్వారా కుటుంబం జీవనం సాగిస్తోంది. జ్యోతి విషయం తెలిసిన కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు సమకూర్చిన రూ.11,140 నగదును ఆదివారం కళాశాల అధ్యాపకులు కిరణ్ కుమార్ బృందం బాధితురాలి ఇంటికి వెళ్ళి అందించారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ లెక్చరర్ కె.దుర్గా ప్రసాద్, లైబ్రేరియన్ డి.విజయ కుమార్ పాల్గొన్నారు.

ఐటిడిపి కార్యకర్తల సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - పి.గన్నవరం

టిడిపి అనుసంధానంగా ఉన్న ఐటిడిపి విభాగం నుంచి కార్యకర్తలు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని మాజీ జెడ్‌పి చైర్మన్ నామన రాంబాబు అన్నారు. ఆదివారం పి.గన్నవరంలో ఎన్‌డిఎ కూటమి కార్యాలయం వద్ద ఐటిడిపి విభాగంలో ఉత్సాహంగా పని చేసిన 21 మందిని టిడిపి నాయకులు ఘనంగా సత్కరించారు. పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ టిడిపి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో వైసిపి ప్రభుత్వం అరాచకాలను, అసత్య ప్రచారాలను ఖండిస్తూ ఎప్పటికప్పుడు ఐటిడిపి కార్యకర్తలు ప్రజల్లో విస్తత ప్రచారం నిర్వహించారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం చంద్రబాబు ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ పథకాలను వక్రీకరిస్తూ వైసిపి చేస్తున్న అసత్య ప్రచారాలను కూడా ఐటిడిపి కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా ప్రజలకు వాస్తవాలను వివరించాలని సూచించారు. ఐటిడిపి జిల్లా అధ్యక్షుడు మానేపల్లి బాలాజీ వేమా, పెదపూడి శ్రీను, ఒడల ప్రధాన కార్యదర్శి గుడాల ఫణి, డొక్కా నాథ్ బాబు, ఎం.ఆనందసాగర్, దాసరి వీర వెంకట సత్యనారాయణ, తోలేటి సత్తిబాబు, చిట్టూరి శ్రీనివాస్, మొల్లేటి శ్రీను, మద్దాల సుబ్రహ్మణ్యం, మట్టపర్తి రామకష్ణ, బొంతు పెదబాబు, బోనం బాబు, సంసాని పెద్దిరాజు, నేదునూరి వీర్రాజు, చుట్టగుల్ల కిషోర్, శేరు శ్రీను, నక్కా సత్యనారాయణ, గణపతి రాఘవులు, లంకే చిరంజీవి, వేమన గంగాధర్, నిమ్మకాయల శేషు, తదితరులు పాల్గొన్నారు.

ఐటిడిపి సభ్యులను సత్కరిస్తున్న టిడిపి నాయకులు

కుప్ప కూలిన పంట కాలువ రక్షణ గోడ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

మాగాం అయినాపురం ప్రధాన పంట కాల్వ ఎడమ గట్టు రక్షణ గోడ సుమారు 100 మీటర్ మేర కుప్పకులిందే. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని అయినాపురం వెళ్ళే ప్రధాన రహదారిలో బాలయోగి ఆశ్రమం ప్రాంతంలో పంట కాల్వ ఎడమ గట్టు రక్షణ గోడ కుప్పకూలింది. దీనితో ఈ అయకట్టుపై సాగు జరిగే సుమారు 1500 ఎకరాల సాగుకు అవసరమైన సమయంలో నీటి సరఫరా సక్రమంగా సరఫరా అవుతుందా లేదా నీటి ఎద్దడి ఏర్పడుతుందా అనే అనుమానాలు రైతులను వెన్నాడుతున్నారు.

కుప్ప కూలిన పంట కాలువ రక్షణ గోడ

30 వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-రామచంద్రపురం, అమలాపురం

రామచంద్రపురం-కాకినాడ ప్రధాన విద్యుత్ లైన్ మార్పు పనుల నేపథ్యంలో ఈ నెల 15 నుంచి 30వ తేదీ వరకూ విద్యుత్ సరఫరాలో కొంత అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఇఇలు జొన్నాదుల రామారావు, వై.విజయానంద్, మోకా రవి కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమైన 132 కెవికాకినాడ- రామచంద్రాపురం లైన్‌ను మార్పు చేయుటలో భాగంగా ఈ దిగువ తెలుపిన పట్టణాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. రామచంద్రాపురం, అమలాపురం, రాజోలు, పరిసర గ్రామాల్లో ఉదయం 6గంటల నుంచి సాయత్రం 6 గంటల మధ్యలో అప్పుడప్పుడూ విద్యుత్ సరఫరాలో అంతరాయం వచ్చే అవకాశం ఉందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పంచాయతీలకు నిధుల విడుదలపై హర్షం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

హామీ ఇచ్చిన విధంగా గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.250 కోట్లు విడుదల చేసినందుకు సర్పంచుల సమాఖ్య అమలాపురం నియోజకవర్గ అధ్యక్షుడు పెద్దిరెడ్డి రామచంద్రారావు హర్షం వ్యక్తం చేశారు. నిధులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, పంచాయితీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవిబి.రాజేంద్రప్రసాద్, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కమిటీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. మూడున్నర కోట్ల గ్రామీణ ప్రజల అందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఐదేళ్లుగా వివిధ పద్దుల కింద జగన్ ప్రభుత్వం దారి మళ్లించిన వేల కోట్ల నిధులను ఇప్పించ వలసినదిగా ముఖ్యమంత్రిని ఈ సందర్భంగా ఆయన కోరారు. గ్రామాలను అభివద్ధి పథంలో నడిపించడానికి సర్పంచులకు ఉండవలసిన హక్కులు, విధులు ఇచ్చి గ్రామాల అభివద్ధికి సహకరించాలని రాము కోరారు.

పరిష్కారం కాని మురుగు నీటి సమస్య

ప్రజాశక్తి-రామచంద్రాపురం

పట్టణంలో 20 ఏళ్లుగా మురుగునీటి సమస్య పరిష్కారం కాలేదని. దీంతో రాత్రీ పగలూ పలు ఇబ్బందులకు గురవుతున్నామని బ్రాడీపేట, వార్డు సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ గల గండేటి పైడారావు వీధి చివర ఆర్యవైశ్య కళ్యాణ మండపం ఎదురుగా ఖాళీ ప్రదేశంలో సంవత్సరాల తరబడి వర్షాకాలంలో నీరు నిల్వ ఉండి పోతోంది. దీని వల్ల చుట్టుప్రక్కల వారికి భరించలేని దుర్గంధం కలుగుతోంది. డెంగీ, మలేరియా విషజ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పురపాలక సంఘం కమిషనర్, అధికారులు దీనిపై స్పందించి తగు చర్యలు తీసుకోవాని ప్రజలు అభ్యర్థిస్తున్నారు.

ఏళ్ల తరబడి నిల్వ ఉన్న మురుగునీరు ఇదే

కార్టూ'నిజం'



బలహీనంగా గోదావరి ఏటిగట్లు

ప్రజాశక్తి-కొత్తపేట

ఏటా ఏటా ఏటిగట్లు బాగా బలహీన పడుతున్నాయి. అయితే వాటిని ప్రస్తుత వరద సీజను ముంపు నుంచి కాపాడుకునేందుకే తప్ప శాశ్వత ప్రాతిపదికన అభివద్ధి పనులు లేనట్టేనని తెలుస్తోంది. గోదావరి నది గౌతమి, వశిష్ట, వైనతేయ పాయలు కింద విడిపోయి ఉభయ గోదావరి జిల్లాలను ఆనుకుని ప్రవహిస్తోంది. ఏటిగట్లు బలంగా ఉంటే గ్రామాలకు భయం ఉండదన్న ఉద్దేశంతో 2006లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఏటిగట్ల ఎత్తును పెంచి అభివద్ధి చేసినప్పటికీ సాంకేతిక కారణాలతో కొన్నిచోట్ల అభివద్ధి పనులు నిలిపివేశారు. బొబ్బర్లంక నుంచి అన్నంపల్లి వరకు గల గౌతమి పాయ మధ్యలో కొత్తపేట మండలం వానపల్లి, వాడపాలెం, బోడిపాలెం, మందపల్లి, కొమరాజులంక, ఆత్రేయపురం ప్రాంతాల్లో ఏటిగట్టును అభివద్ధి చేయకుండా వదిలేశారు. ఆ గట్లు ఇప్పుడు బలహీన పడ్డాయి. గోదావరి వరద పోటు పెరిగినప్పుడు ఈ వదిలేసిన గట్లకు సమాంతరంగా వరద నీరు గట్లను తాకుతూ ఆయా ప్రాంతాల ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. సంబంధిత హెడ్ వర్క్స్ అధికారులు తాత్కాలిక రక్షణ చర్యల కింద ఇసుక బస్తాలతో గట్టుకు రక్షణ ఏర్పాటు. చేసి చేతులు దులుపుకుంటున్నారు. 15 ఏళ్లుగా ఇలాగే కొనసాగిస్తున్నారు. ఇప్పుడు కూడా ఏటిగట్ల అభివద్ధికి ప్రతిపాదనలు పంపించిన ప్పటికీ నిధులు విడుదల కాలేదు. తాత్కాలిక మరమ్మతులకే నిధులు విడుదలకు అనుమతులు వచ్చాయని అధికారులు చెప్తున్నారు. ఈసారి వరదలు ఉధృతమైతే బలహీన ఏటిగట్లుగా ఉన్నచోట్ల ముప్పు తప్పదని ఆ ప్రాంతవాసులు ఆందోళన చెందుతున్నారు. బలహీనంగా ఉన్న ఏటిగట్లను గుర్తించి యుద్ధప్రాతిపదికన అభివద్ధి చేయాలని వారు కోరుతున్నారు.

కొత్తపేట బోడిపాలెం సమీపంలో గౌతమి కుడి ఏటిగట్టు

పనులపై ప్రతిపాదనలు పంపించాము

బలహీనమైన ఏటిగట్లను గుర్తించి గత ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినా నిధులు విడుదల కాలేదు. నూతన ప్రభుత్వంలో ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపిస్తున్నాము. తాత్కాలిక చర్యలు చేపట్టడానికి రూ.15 లక్షలు మంజూరయ్యాయి. వాటికి టెండర్లు పిలుస్తున్నాము. ముఖ్యంగా బలహీనంగా ఉన్నచోట తాత్కాలిక పటిష్టతకు చర్యలు తీసుకుంటాము.

- శివప్రసాద్, హెడ్ వర్క్స్ ఎఇ, కొత్తపేట

నేరాలు ఘోరాలు

గోవలంక వద్ద పట్టుబడిన అక్రమ మద్యం

2,340 మద్యం బాటిళ్లు, బోటు స్వాధీనం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని గోవలంక మీదుగా కాట్రేనికోన మండలం బలుసుతిప్పకు యానాం నుంచి అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 2,340 మద్యం బాటిళ్లు, ఒక బోటును కోరంగి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో పట్టుబడిన బలుసు తిప్ప గ్రామానికి చెందిన దండుప్రోలు సతీష్‌ను కోర్టుకు తరలించినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ఈ దాడిలో హెచ్‌సి చిట్టిబాబు, సిబ్బంది సురేష్, చందు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గోపాలపురం

గోపాలపురం శివారు ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోపాలపురం మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన చాపర్ల ప్రసాద్(55) పని పై గోపాలపురం బైక్‌పై వెళ్లారు. పని అనంతరం తిరిగి పయనమయ్యారు. గోపాలపురం శివారు కొయ్యలగూడెం వైపు నేషనల్ హైవే రోడ్డులో పేలస్ హోటల్ వద్దకు వచ్చే సరికి వెనుకనుంచి లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ కర్రి సతీష్‌కుమార్ తెలిపారు.

మసీదులో నమాజ్ చేస్తున్న మంత్రి సుభాష్

మొహరం ప్రార్థనలో మంత్రి సుభాష్

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ద్రాక్షారామ మసీదులో ఆదివారం మొహరం ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. త్యాగాలకు ప్రతీకైన మొహర్రం సందర్భంగా ద్రాక్షారామంలో ఉన్న అన్ని మసీదులనూ సందర్శించి ముస్లిం సోదరులకు మొహర్రం శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు ప్రజాప్రతినిధులు నమాజులో పాల్గొన్నారు. టిడిపి కార్యకర్తలు అభిమానులు కార్యక్రమానికి హాజరైన వారిలో ఉన్నారు.

స్వగ్రామానికి మురళీకృష్ణ మృతదేహం

ప్రజాశక్తి - ఆలమూరు

ఈ నెల 12న లోయర్ సీలేరు ప్రాజెక్ట్ కెనాల్‌లో గల్లంతైన చింతలూరుకు చెందిన వి.మురళీకృష్ణ మృతదేహం ఆదివారం గ్రామానికి చేరుకుంది.ప మోతుగూడెం ఎస్ఐ జి.గోపాల్ రావు ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టగా ఆదివారం మృతదేహం లభ్యం అయింది. మురళీకష్ణ తన స్నేహితులతో కలిసి మోతగూడెం పర్యాటక ప్రాంతాలను సందర్శించడానికి శుక్రవారం వెళ్లారు. ఈ క్రమంలో పవర్ కెనాల్‌లో మురళీకష్ణ ప్రమాదవశాస్తూ జారిపడి గల్లంతయ్యాడు. పోస్ట్‌మార్టం అనంతరం చింతలూరు గ్రామం చేరుకుంది. దీంతో చింతలూరు గ్రామంలో విషాదఛాయలు అల్లుకున్నాయి.

శరత్ బాబును సత్కరిస్తున్న సభ్యులు

అల్లాడ శరత్‌బాబుకు సత్కారం

ప్రజాశక్తి-అమలాపురం

కోనసీమ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లాడ శరత్‌బాబు జిల్లా క్రీడాభారతి అధ్యక్షునిగా నియమితులైన సందర్భంగా అమలాపురం గోల్డ్ మార్కెట్ ప్రతినిధులు ఆదివారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోల్డ్ మార్కెట్ అధ్యక్షులు మేడిచర్ల త్రిమూర్తులు, ముఖ్య సలహాదారులు బోణం సత్యవరప్రసాద్, గౌరవాధ్యక్షుడు రేకపల్లి సురిబాబు, సలహాదారులు చింతలపూడి సత్తిబాబు, వాసిరెడ్డి సుబ్రహ్మణ్యేశ్వరరావు, యాళ్ల బాబి, మానే ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విజన్ సభ్యుల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - కాకినాడ

లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. ఆదివారం స్థానిక చల్లా ఫంక్షన్ హాలులో లయన్స్ మాజీ గవర్నర్ లయన్ బాదం బాలకృష్ణ నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలతో ఏర్పాటైన విజన్ క్లబ్ సభ్యులు ఎన్నో సేవా కార్యక్రమాలతో ముందంజలో ఉండడం అభినందనీ యమన్నారు. గత కొన్ని ఏళ్లుగా కుట్టు శిక్షణ కేంద్రాన్ని నిర్వహించి ఎంతోమంది మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించడం హర్షనీయమని అన్నారు. గత ఏడాది 110 సేవా కార్యక్రమాలు చేసి సమాజ సేవలో లయన్స్ ఖ్యాతిని ఇనుమడింప చేశారని ఆయన కొనియాడారు. లయన్స్ మాజీ గవర్నర్ ఎం.విశ్వేశ్వరరావు, ఉప గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు, ప్రాంతీయ ఛైర్మన్ ఎం.పద్మతులసి, జోన్ ఛైర్మన్ సిహెచ్.నాగమణి నూతన కార్యవర్గాన్ని అభినందించారు. అధ్యక్షురాలిగా ఎంవిఎస్ఎల్. ప్రసూన, కార్యదర్శిగా శ్రీదేవిరెడ్డి, కోశాధికారిగా శ్రీవాణి తదితర సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షురాలు ప్రసూన మాట్లాడుతూ గత ఏడాది కన్నా ఈ ఏడాది మరింత ఉత్సాహంతో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమ శ్రావణి వృద్ధుల ఆశ్రమానికి 50 కేజీలు బియ్యం, రెండు సీలింగ్ ఫ్యాన్లు, దీర్ఘకాలిక రోగులకు 50 కేజీలు బియ్యం, పేద విద్యార్థులకు నగదు అందజేశారు. అనంతరం అడబాల ట్రస్ట్ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షురాలు ప్రసూనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ క్లబ్బుల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నూతన అధ్యక్షురాలు ప్రసూనను అభినందిస్తున్న లయన్స్

యానాం వార్తలు

వృద్ధునికి వినికిడి యంత్రాన్ని అందిస్తున్న ఎంఎల్ఎ అశోక్

వినికిడి యంత్రం బహూకరణ

ప్రజాశక్తి - యానాం

యానాం కురాసంపేట గ్రామానికి చెందిన కె.సత్యనారాయణ గత కొన్నేళ్లుగా వినికిడి సమస్యతో బాధపడుతున్నాడు. ఈ సమస్యను స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆయన బాధితుడికి సూర్య పోలి క్లినిక్‌లో పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారు. తన సొంత ఖర్చులతో బాధితుడికి వినికిడి యంత్రాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ ఎంఎల్ఎ అశోక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

నర్సింగ్ పరీక్షను రాస్తున్న అభ్యర్థులు

ముగిసిన నర్సింగ్ రాత పరీక్ష

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి వైద్య ఆరోగ్యశాఖ నిర్వహించే బిఎస్‌సి నర్సింగ్ ప్రవేశ పరీక్ష యానాంలో ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. స్థానిక రాజీవ్ గాంధీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కేంద్రంలో 61 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవ్వాల్సి ఉండగా 49 మంది హాజరయ్యారని ఆర్ఎఒ మునిస్వామి తెలిపారు. 12 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని వెల్లడించారు.

ట్రిపుల్ ఐటీకి ఐదుగురు ఎంపిక

ఎస్‌కె వహీదా

జి.లాస్య

పి నందీశ్వరి

బి.చంద్రిక

సిహెచ్.సాయికృష్ణ

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి ప్రతిష్టాత్మకమైన ట్రిపుల్ ఐటీకి ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం లక్ష్మీతులసి తెలిపారు. ఎంపికైన వారిలో ఎస్‌కె.వహీదా నూజివీడు ట్రిపుల్ ఐటీకి, జి.లాస్య, పి.నందీశ్వరి, సిహెచ్.సాయికృష్ణ, బి.చంద్రిక శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎంతోపాటు, ఉపాధ్యాయులు వెన్న శ్రీనివాసరావు, ఎ.సూరన్న దొర, ఎం.లోవప్రసాద్, డి.రాజశేఖర్, జి.నాగేశ్వరరావు, బి.గంగరాజురెడ్డి, ఎం.చిన్నబాబు, తోటి విద్యార్థులు అభినందించారు.

వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ఎస్‌సి బాలుర వసతి గృహాన్ని ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శిథిలావస్థలో ఉన్న భవనాన్ని చూసి ఆశ్చర్యానికి లోనయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భవనం నిర్మించి 40 ఏళ్లు కావడంతో శిథిలావస్థకు చేరిందన్నారు. గత ప్రభుత్వంలో వసతి గృహాల నిర్వహణకు నిధులు సమకూర్చకపోవడంతో వసతి గృహం దయనీయంగా మారిందన్నారు. పాడైన ఎస్‌సి, బిసి వసతి గృహాలకు నిధులు మంజూరు చేయించి మూడు నెలల్లో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ పర్యటనలో టిడిపి నాయకులు ఎస్‌విఎస్.అప్పలరాజు, మారిశెట్టి భద్రం పాల్గొన్నారు.

పెచ్చులూడుతున్న వసతి గృహాన్ని పరిశీలిస్తున్న ఎంఎల్‌ఎ జ్యోతుల

వర్షపు నీటిలో ప్రయాణికులకు ఇక్కట్లు

కెనాల్ రోడ్డుపై వర్షం కారణంగా పేరుకుపోతున్న బురద మట్టి

ప్రజాశక్తి - సామర్లకోట

వర్షపు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. రైల్వే స్టేషన్ ఎదురుగా గోదావరి కాలువను అనుకుని ఓవర్ బ్రిడ్జి దిగువునా గూడ్స్ షెడ్ వద్ద మొదలుకుని భీమేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారి వరకు రోడ్డుపై పెద్ద ఎత్తున వర్షపు నీరు నిలిచిపోతుంది. వర్షపు నీరు గోదావరి కాలువలోకి వెళ్లేందుకు గతంలో ఆర్ అండ్ బి అధికారులు తూరలు వేశారు. అయితే అవి పూర్తిగా మట్టితో మూసుకుపోవడంతో వర్షపు నీరు గోదావరి కాలువలోకి వెళ్లే మార్గం లేక రోడ్డుపైనే నిలిచిపోతుంది. దీంతో ఆ మార్గంలో వెళ్లే ప్రయాణికులతోపాటు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇటీవల కొందరు ప్రయాణికులు రోడ్డుపై ఉన్న నీరును గమనించక, జారుడు మట్టితో జారిపడి గాయాల పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. మూసుకుపోయిన తూరల్లో మట్టిని తొలగించి, నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

కొండచిలువతో రైతులు

భారీ కొండ చిలువ హతం

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని జె కొత్తూరు గ్రామంలో ఆదివారం 22 అడుగుల కొండచిలువను ఆ గ్రామస్తులు హతమార్చారు. వివరాల్లోకి వెళ్తే..కొత్తూరు గ్రామంలో రాజుగారితోటలో రైతులు పొలం పనులు చేస్తుండగా కొండ చిలువ కనిపించింది. చుట్టుపక్కల ఉన్న వారిని పిలిచి కొండచిలువను చాకచక్యంగా హత మార్చారు. దీంతో పొలంలో పనిచేసేవారు ఊపిరి పీల్చుకున్నారు.

ఘనంగా మరిడమ్మ బుక్కా సంబరం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి జాతర సందర్భంగా స్థానిక మరిడమ్మ ఆలయం వద్ద జాతర సంప్రదాయంలో భాగంగా గరగల నృత్యాలతో బుక్కా సంబరాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త డాక్టర్ చింతపల్లి బ్రహ్మాజీ, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రామమోహనరావుల పర్యవేక్షణలో గరగల నృత్యాలు, డప్పుల దరువులతో సాగిన ఈ బుక్కా సంబరం పూర్వకాలం నుంచి వస్తున్న ఆచారంలో భాగంగా కొన్ని వీధుల మీదుగా కొనసాగింది.

బుక్కా సంబరంలో గరగల నృత్యం

జాతరకు అధిక సంఖ్యలో యాత్రికులు

37 రోజులపాటు జరిగే పెద్దాపురం మరిడమ్మ జాతరకు రెండవ ఆదివారం అధిక సంఖ్యలో యాత్రికులు రావటంతో ఆలయ పరిసర ప్రాంతాలన్నీ యాత్రికులతో నిండిపోయాయి. క్యూ లైన్లలో గంటల తరబడి ఇబ్బందులు పడకుండా వేగవంతంగా దర్శనం జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ రవికుమార్,ఎస్సై సురేష్ ల ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

జూనియర్ నేషనల్ కబడ్డీ ప్రాబబుల్స్‌కి ఎంపికైన మనోహర్

ప్రజాశక్తి - పెద్దాపురం

మనోహర్

మండలంలోని వడ్లమూరు గ్రామానికి చెందిన కల్తూరి మనోహర్ జూనియర్ ఇండియా కబడ్డీ ప్రాబబుల్స్‌కి ఎంపికైనట్టు రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీలు వెంకటరెడ్డి, శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. సామర్లకోటలోని ఎస్‌బిఎస్‌ఆర్‌సి కబడ్డీ క్లబ్బు ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగిన జూనియర్ నేషనల్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో మనోహర్ పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభతో మనోహర్ ఈ విజయాన్ని సాధించి ఎంపికైనట్టు వారు తెలిపారు. ఎంపికైన మనోహర్‌ను విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు తాళ్లూరి వైకుంఠం, తదితరులు అభినందించారు.

నేడు డయల్ యువర్ కమిషనర్

ప్రజాశక్తి - కాకినాడ

ప్రతీ సోమవారం నిర్వహించే డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం సోమవారం ఉదయం 9.30 గంటలకు నిర్వహిస్తామని కమిషనర్ జె.వెంకటరారావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయ ఫోన్ నెంబర్ 0884-2357800కు సమస్యలు తెలియజేయవచ్చునని సూచించారు. అలాగే సోమవారం ఉదయం 10.30 గంటల ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, స్థానిక శారదాదేవి ఆలయం సమీపంలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజల నుంచి నేరుగా సమస్యలపై వినతులు స్వీకరిస్తామన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని ఆనూరు విద్యుత్ సబ్‌స్టేషన్ కొండపల్లి ఫీడర్‌పై ఆర్‌డిఎస్‌ఎస్ పనులు కారణంగా ఈ నెల 15వ తేదీ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ ఇఇ ఎవిఎన్‌డిఎస్.ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనివల్ల 33/11 కెవి ఆనూరు సబ్ స్టేషన్ పరిధిలోని ఆనూరు, కొండపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు.

ఎస్‌పికి ఆత్మీయ వీడ్కోలు

ప్రజాశక్తి - కాకినాడ

గుంటూరు జిల్లాకు బదిలీపై వెళ్తున్న కాకినాడ జిల్లా ఎస్‌పి ఎస్.సతీష్‌కుమార్‌కి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఆదివారం స్థానిక పోలీసు కళ్యాణ మండపంలో ఆత్మీయ వీడ్కోలు సభ జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ షాన్ మోహన్, అదనపు ఎస్‌పి(అడ్మిన్) ఎంజెవి.భాస్కర రావు, అదనపు ఎస్‌పి(ఎఆర్) బి సత్యనారాయణ, సెబ్ అదనపు ఎస్‌పి శ్రీలక్ష్మి, జిల్లాలోని డిఎస్‌పిలు, సిఐలు, ఎస్‌ఐలు, పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖ వారియర్స్ జట్టుకు సామర్లకోట యువకుడు ఎంపిక

ప్రజాశక్తి - సామర్లకోట

మణికంఠ గంగాధర్

ఆంధ్రా ప్రీమియర్ లీగ్- వైజాగ్ వారియర్స్ క్రికెట్ టీమ్‌కు సామర్లకోట క్రీడాకారుడు పెంకే మణికంఠ గంగాధర్ ఎంపికయ్యాడు. సామర్లకోట వీరరాఘవపురానికి చెందిన గంగాధర్ క్రికెట్‌లో మంచి ప్రదర్శన కనబరుస్తూ ప్రీమియర్ వైజాగ్ వారియర్‌కు ఎంపికైనట్లు ఆదివారం జిల్లా క్రికెట్ అసోసియేషన్ నాయకులు మీడియాకు చెప్పారు. వైజాగ్ వారియర్స్ టీమ్‌కు ఎంపికైన మణికంఠకు జిల్లా క్రీడా సంఘం అధ్యక్షులు శివకుమార్, కార్యదర్శి సత్యనారాయణ తదితరులు అభినందనలు తెలిపారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నెహ్రూకు సత్కారం

ప్రజాశక్తి - జగ్గంపేట

ఎంఎల్‌ఎ జ్యోతుల దంపతులను సత్కరిస్తున్న వైశ్యులు

స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ, దంపతులను ఘనంగా సత్కరించారు. జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ మాట్లాడుతూ తాను మొదటిసారి ఎంఎల్‌ఎగా ఎన్నికైన సమయంలో మొదటిగా సత్కరించినది ఆర్యవైశ్యులేనని, 4వ సారి ఎన్నికైన సందర్భంలోనూ ఆర్యవైశ్యులే సత్కరిస్తున్నారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. మీ అందరి సహకారంతో నేను ఎన్నికల్లో ఇచ్చిన నాలుగు హామీలు సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రమేష్, ఎస్‌విఎస్.అప్పలరాజు, అత్తులూరి నాగబాబు, మారిశెట్టి భద్రం, కొత్త బైరవకృష్ణ, పాలకుర్తి సురేష్, పాండ్రంగి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి - కరప

కరప నక్కా సూర్యనారాయణ మూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988-89 పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం జరిగింది. కరపలోని పద్మప్రియ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. వారితో తమకు గల తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెల కామేష్, మిరియాల నరసింహారావు, మేడిశెట్టి మురళీ, గందం సతీష్, పెద్దిరెడ్డి గోవిందరాజు, రామ్మోహన్, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ పడిపోయినది

యానం గణపతినగర్(మెట్టకూరు)కు చెందిన పెద్దమేని లోకేష్ s/o పెద్దమేని రాధాకృష్ణకు చెందిన డ్రైవింగ్ లైసెన్స్ జిరాక్స్ నిమిత్తం మెట్టకూరు నుంచి యానం వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది.డ్రైవింగ్ లైసెన్స్ నెంబర్. PY0420190000470. ఈడ్రైవింగ్ లైసెన్స్ ఎవరికైనా దొరికినయెడల ఈక్రింది అడ్రస్ నందు సంప్రదించవలేను.

అడ్రస్: పెద్దమేని లోకేష్,
తండ్రి: రాధాకృష్ణ, డోర్ నెంబర్: 1-1-22,
గణపతి నగర్, మెట్టకూరు, యానం(తాలూకా)
యానం, పుదుచ్చేరి-533464.
సెల్ నెంబర్. 81064 86692

వేలం ప్రకటన
మహారాజశ్రీ రాజమహేంద్రవరం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 27/2023, O.S. 97/2016
(సీనియర్ సివిల్‌జడ్జివారి కోర్టు, యలమంచిలి)
బిట్వీన్:
తోట ఆంజనేయులు -డిక్రీ హోల్డరు
Vs
కొడమంచలి కామేశ్వరరావు
-జడ్జిమెంటు డెటార్

E.P. షెడ్యూలు ఆస్తి వేలం ప్రకటన

మహారాజశ్రీ కోర్టు వారి ఆదేశములను అనుసరించి పై నెంబరు జడ్జిమెంటు డెటారు తాలూకు యీ దిగువ షెడ్యూలు ఆస్తి పై కోర్టు వారిచే ది. **05-08-2024వ తేదీన బహిరంగముగా సదరు తేదీని ఉదయం 10.30 ని॥ల నుండి** వేలము వేయబడునని తెలియజేస్తూ, ఆసక్తి కలవారు వేలము తేదీని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి పాడుకోవచ్చునని యిందుమూలుగా తెలియజేయడమైనది. వేలమునకు సంబంధించి యితర షరతులు వగైరా తెలుసుకొనుటకు పై కోర్టు వారిని గాని, లేదా డిక్రీ హోల్డరు ప్లీడరు గారి ఆఫీసు నందు హాజరై తెలుసుకోగలరు.

వేలం ఆస్తి షెడ్యూలు

తూ॥గో॥జిల్లా, రాజమండ్రి సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో చేర్న్ రాజమహేంద్రవరం నగరం మునిసిపల్ కార్పొరేషన ఏరియా ఆర్.ఎస్ నెంబర్లు. 227, 235 మరియు 236, డోర్ నెం. 743-7-5/1ఎ, ప్లాటు నెం. 51, పర్మితం 250 చ॥గ॥లో సిమెంటు రేకుల షెడ్డు, ఖాళీ స్థలం, నారాయణపురం/ గోపాలనగర్/ వాంచే కాలనీ/ 5A1-1#1 to 17కు హద్దులు, కొలతలు.

తూర్పు: ప్లాటు నెం. 51, **దక్షిణం:** 30'-00" - రోడ్డు. **పడమర:** ప్లాటు నెం. 47 గోడ. **ఉత్తరం:** ప్లాట్ నెం. 50.

ఈ హద్దులు మధ్య ఉన్న యావత్తు కట్టడములు, తలుపులు, ద్వారబంధములు, నీటి మరియు కరెంటు వగైరా యావత్తు యాజిమెంటు హక్కులతో సహా.

S.R. Value : Rs. 43,90,000/-
Amin Value : Rs. 50,00,000/-
DHr Value : Rs. 24,00,000/-
JDr Value : Not given

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
కె.వి.వి.ఎస్.నారాయణస్వామి
ఆర్.ఎ.మోహన్
డిక్రీ హోల్డరు తరపు న్యాయవాదులు
రాజమహేంద్రవరం సెల్: 9440178588
తేది: 15-7-2024 98485 68894

నిరుపయోగంగా ఆధార్ నమోదు కేంద్రాలు

ప్రజాశక్తి -దేవరపల్లి


దేవరపల్లి పోస్ట్ ఆఫీస్‌లో పనిచెయ్యని ఆధార్ నమోదు సెంటర్

ఆధార్ నమోదు చేసుకోవాలన్న అప్డేట్ చేసుకోవాలన్నా కొన్నిసార్లు ప్రజలు ఎంతో దూరం వెళ్లాల్సి వస్తుంది. ఎక్కడ ఆధార్ అప్డేట్ చేస్తున్నారో తెలియక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సమీప పోస్ట్ ఆఫీస్ కేంద్రాల్లో ఆధార్ అప్డేట్, నమోదు చేసుకునే వెసులుబాటు భారత పోస్ట్ ఆఫీస్ కల్పించింది. కానీ అనుకున్నంతగా ఈ సౌకర్యాన్ని క్షేత్రస్థాయిలో అమలు అవడం లేదు. ప్రజాధనం వెచ్చించి రూ.వేలతో ఆధార్ నమోదుకు అవసరమైన పరికరాలను సమకూర్చినా వాటి నిర్వహణ మాత్రం శూన్యం. ఆధార్ నమోదుకై ప్రజలు సమీప పోస్ట్ ఆఫీస్‌ల వద్దకు వెళితే అక్కడ ఆధార్ నమోదు పనిచేయక అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆధార్ సర్వర్లు సరిగా పని చేయక, మరియు ఇతర సాంకేతిక కారణాలవల్ల పోస్ట్ ఆఫీస్‌ల వద్ద ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్లు అలంకార ప్రాయంగా మారాయి. మండల పోస్ట్ ఆఫీస్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్‌లు దాదాపుగా ఆరు నెలలు పైబడి పని చేయడం లేదు. దీనిపై సంబంధిత పోస్ట్ మాస్టర్లను వివరణ అడుగగా ఆధార్ సర్వర్, రెన్యువల్ సమస్యలు ఉన్నాయని, పైఅధికారులకు తెలియజేసినా ఎవరు సరిగా స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆధార్ సెంటర్లను పునరుద్ధరించి సెంటర్లు సమర్థవంతంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

పబ్లిక్ నోటీస్

నా క్లయింట్ కాకినాడ జిల్లా పిఠాపురం వాస్తవ్యులు చిక్కం రాకేష్ చక్రధర్ S/o. ఉదయ సూర్య భాస్కరరావు నాకు యిచ్చిన సంజాయిషీ ప్రకారం తెలియచేయునది.

ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ప్లాట్ నెం. 20 యజమాని 1. వదుపు శ్రీదేవికి జి.పి.ఎ. హోల్డరులైన 1. పిల్లి కృష్ణ 2. పిల్లి రవికుమార్ మరియు ప్లాట్ నెం. 19 యజమాని 3. సలాది నాగ వెంకట గణేశ్వరరావు ల నుండి ది. 17-03-2023న నా క్లయింట్ అగ్రిమెంట్ పొంది దస్తావేజు పొందుటకు సిద్ధమై యున్నారు. దీనిపై యెవరికి యెట్టి అభ్యంతరములు వున్ననూ ఈ తేదీ నుండి 15 రోజులలో ఈక్రింది వారికి తెలియపర్చవలెను. దర్మిలా వచ్చే అభ్యంతరములు పరిగణింపబడవు.

షెడ్యూలు

కాకినాడ జిల్లా సర్పవరం సబ్ రిజిస్ట్రీ మాదవపట్నం గ్రామ పంచాయితీకి చెందిన రి.స. నెం. 2/1సి, 2/1ఏ ర్లులో కాకినాడ అర్బన్ డవలప్మెంట్ అథారిటీ ఎల్.పీ.నెం. 4/2022/ కూడా ది. 16-09-2022 గా అప్రూవల్ కాబడిన లే ఔట్ దాఖలా ప్లాట్ నెం. 19, 20 వెరసి చ.గ. 397.66లు హద్దులు.

తూర్పు : మిగిలిన స్థలము, ప్లాట్ నెం.18 స్థలము
దక్షిణం : ఈ లేఔట్ తాలూకు ఖాళీ స్థలము, పార్కుగోడ, ప్లాట్ నెం.17
పడమర : ప్లాట్ నెం. 21
ఉత్తరం : 40 అడుగుల సి.సి.రోడ్.

ఈ హద్దుల మధ్యగల ఇళ్ల స్థలము యావత్తు ఈజుమెంటు హక్కులు సర్వం సహితం.

చప్పిడి పట్టాభిరామారావు,బి.ఎ.బిఎల్
అమలాపురం సూర్యనగర్,అమలాపురం
13-07-2024 సెల్.9948594332

In the Court of the Prl. Junior Civil Judge, Rajahmundry
F.D.I.A. 131/2024
O.S. 910/2019
Between:
Garapati Hari Prasad
...Plaintiff/ Petitioner
AND
Addoori Gopala Krishna, S/o. Rama Raju, D.No. 6-109, Raghudevapuram Village, Seetanagaram Mandal, East Godavari District.
...Defendant/ Respondent

పై నెంబరులో మీకు నోటీసు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. **26-07-2024వ సం॥ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు వాయిదా రోజు ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టులో స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

సిహెచ్.వి.ప్రసాద్
పిటిషనరు తరపు అడ్వకేటు
రాజమండ్రి రాజమండ్రి
ది.12-7-24 సెల్: 9849752152

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 1180/2022
Between:
1. Smt. Marthvampati Chamundeswari
2. Mr. Marthvampati Gopi Krishna
...Plaintiffs
AND
D-1: M/s. Gayatri English Medium Public School, Rajahmundry, Represented by its Correspondent, Mr. Doddi Ramaswamy Naidu, Door No. 2-40-151, Opp. Railway Hospital, Behind Medplus, Main Road, Alcot Gardens, Rajamahendravaram, Rjy JCJC.
...1st Defendant

పై నెంబరు దావాలో 1,వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 05-8-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **జి.ఎస్.ఎస్.మురళీమోహన్**
10-7-2024 అడ్వకేట్స్, రాజమండ్రి